

ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 37.0 ; కనిష్ఠం : 26.0
ANDHRAJYOTHY
5

నాగర్‌కర్నూల్
జిల్లా వార్తలు
శుక్రవారం 28 మార్చి 2025

రంజాన్ వేళలు
ఇఫ్తార్: 6:34 (శుక్రవారం సాయంత్రం) సహర్: 4:51 (శనివారం ఉదయం)

తప్పుడు పత్రాలతో భూ బదలాయింపు
» ముగ్గురిపై కేసు నమోదు, ఇద్దరి అరెస్టు 7

పదవుల పందేరం..!

» పార్టీ పదవుల కోసం పోటీపడుతున్న పాలమూరు నాయకులు
» మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని ఊరిస్తున్న మంత్రి పదవి
» పాలమూరుకు డిప్యూటీ స్పీకర్ పదవి వస్తుందని ప్రచారం
» బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో అరుణ, తల్లోజు ఆచారి
» డీసీసీ పదవుల కోసం కూడా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆశలు



మహబూబ్‌నగర్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే లోపే అన్ని పార్టీలు సంస్థాగతంగా బలోపేతం కావడంపై దృష్టి సారించాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేబినెట్ బెర్తులు, నామినేటెడ్ పదవులను భర్తీ చేయడంతో పాటు పార్టీ నిర్మాణం చేయాలని యోచి స్తోంది. ఇప్పటికే రాష్ట్ర వ్యవ హారాల ఇన్‌చార్జిగా మీ నాక్షి నటరాజన్ ని యామకం కాగా.. ఆమె ఈ విషయా లపై ఫోకస్ పెట్టా రు. పార్టీలో అను భవం, పనితీరు, ప్ర జాబలం తదితర అంశాలను ప్రామాణికంగా తీసుకుని ముందుకె ళ్తున్నారు. ఈ నేపథ్యం లోనే శుక్రవారం డీసీసీ అధ్యక్షుల తో ఢిల్లీలో పార్టీ పదవులు, బలోపే తంపై సమావేశం నిర్వహిస్తున్నారు. అదే సమయం లో.. మంత్రి పదవులు, నామినేటెడ్ పోస్టులపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. ఇప్పటికే పలుమార్లు ఢిల్లీకి వెళ్లిరాగా.. ఉగాదిలోపు మంత్రి పదవులను భర్తీ చేసేందుకు మార్గం సుగమమైందనే ప్రచారం జరుగుతోంది.

మరోవైపు బీజేపీలో రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం పలువురు కీలక నాయకులు పోటీపడుతు న్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఈ పదవులపై ఆశలు పె ట్టుకున్న ప లువురు తమ నేతల ద్వారా పైరవీలు కూడా చేసుకుంటున్నారు.

ఇప్పటికే బీజేపీ మినహా బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల్లో ఎన్ని కలకు ముందు ఉన్న పార్టీ కమిటీలే ఉన్నాయి. కొత్తగా నూతన కార్య వర్గాల ఎన్నిక జరగలేదు. ప్రస్తుతం ఉన్నవారిని అలాగే కొ నసాగిస్తే.. స్థానిక సంస్థల్లో దూకుడుగా ముం దుకెళ్లడం కష్టమనే

(మిగతా 6లో..)





బీజేపీ బలోపేతం కోసం...

బీజేపీలో కాబోయే అధ్యక్షుడు ఎవరనే చర్చ జోరుగా నడుస్తోంది. జిల్లా కమిటీల నియామకాలను దాదాపు పూర్తిచేసిన అధిష్ఠానం.. ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నిక చేయ డంపై దృష్టి సారించింది. ప్రస్తుత అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా ఉన్నారు. మాజీ అధ్యక్షుడు సంజయ్ కూడా సహాయ మంత్రిగా ఉన్నారు. వా రికి కాకుండా రఘునందన్, ఈటల రాజేందర్, రాజాసింగ్, అరవింద్ పేర్లు కూ డా వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటికే ఉత్తర తెలంగాణకు అధ్యక్ష పదవి చేపట్టే అవకాశం దక్కింది. దక్షిణ తెలంగాణలో పార్టీ బలోపేతం కావాలంటే ఇటువైపు ఒక రిని అధ్యక్షుడిగా ఎంపిక చేయాలనే ప్రతిపాదన ఉంది. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ కూడా ఈ పదవిని ఆశిస్తున్నారు. ప్రస్తుతం పాలమూరు ఎంపీ గా ఉన్న ఆమెకు రాష్ట్రవ్యాప్తంగా అందరితో సత్సంబంధాలు ఉన్నాయి. ఇవి కూడా పార్టీకి ప్లస్ అవుతాయి.. ఉత్తర తెలంగాణలో ప్రభుత్వ పదవులతో ఉన్న సంజయ్, కిషన్‌రెడ్డి పార్టీ బలోపేతం చేస్తే.. పార్టీ అధ్యక్షురాలిగా అరుణ ఎన్నికైతే.. దక్షిణ తెలంగాణలో కూడా బలోపేతంపై ఆమె దృష్టి సారిస్తారనే అభిప్రాయం ఉం ది. ఒకవేళ బీసీ నినాదం బీజేపీ తీసుకుంటే.. సుదీర్ఘకాలంగా సంఘ్ నుంచి ఇప్పటివరకు పార్టీకి విధేయుడిగా ఉన్న తల్లోజు ఆచారిని ఎంపిక చేయాలనే చర్చ నడుస్తోంది. ఈ ఇద్దరు దక్షిణ తె లంగాణ నుంచి సరైన పోటీదారులుగా పార్టీ భావించే అవకాశం ఉంది.

ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

» కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఐడీవోసీ సమావేశ మందిరంలో ఐకేపీ, పీఏసీఎస్, మిల్లుల యజమానులు, రవాణా సంస్థలతో కలెక్టర్ ధాన్యం సేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా వేగవంతంగా పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. ధా న్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతీ కొనుగోలు కేంద్రంలో రైతులకు షెడ్, కూర్చోవడానికి కుర్చీలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఏదైనా సెంటర్‌లో మౌలిక సదుపాయాలు లేకుం టే కమీషన్ నిలిపివేస్తామన్నారు. ఏ గ్రేడ్ వరికి రూ.2,320, సాధారణ రకం ధాన్యానికి రూ.2,300లు, సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ద్వారా క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. సన్నరకం, దొడ్డు రకం, ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేర్వేరుగా 500 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతీ కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేరకు టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు తేమ మిషన్లు, ధాన్యం తూర్పారబెట్టే యంత్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.

ఏప్రిల్ 1 నుంచి జిల్లాలో కొన్ని చోట్ల వరి కోతలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని, దీంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు.

గద్వాల రైల్వేస్టేషన్‌కు మహర్దశ


స్టేషన్ ఆవరణలో ముమ్మరంగా సాగుతున్న పార్కింగ్ పనులు

» 'అమృత్ భారత్ స్టేషన్' ద్వారా అభివృద్ధి
» రూ.9.86 కోట్లు మంజూరు చేసిన కేంద్రం

7

అభివృద్ధి పనులకు ఆమ్యామ్యాలు

» వసూళ్లకు కేంద్రంగా ఉప్పునుంతల తహసీల్దార్ కార్యాలయం
» సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి అవసరమైన ఇసుక కోసం ట్రాక్టర్‌కు రూ.వెయ్యి చొప్పున వసూలు
» ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాలు కూడా బేఖాతరు


ఉప్పునుంతల తహసీల్దార్ కార్యాలయం

నాగర్‌కర్నూల్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ఉప్పునుంతల మండలం అంటేనే ఇసుక అక్రమ వ్యాపారానికి పెట్టిన పేరు. అనుమతులు ఉన్నాయా లేదా అనే విష యం దేవుడెరుగు. ఈ మండలంలో కొందరు అధికారులు చెప్పిందే వేదం. తమ కనుసన్నల్లో అంతా నడవాల్సిందే. ఈ అంశం చాలా సార్లు దుమారం రేకెత్తించింది. రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామస్థులు ఫిర్యాదు చేసే దాకా వెళ్లింది. తాజాగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ సూచ నలను కూడా పరిగణనలోకి తీసుకోకుండా అక్రమ వసూళ్ల కోసం ప్రత్యేకంగా కౌంటర్ తెరవడం హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఒక కీలక అధి కారితో పాటు మరొకరు ఈ తతంగాన్నంతా నడిపి లక్షల్లో వసూలు చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

అభివృద్ధికి సహకరించాలన్న ఎమ్మెల్యే

» వసూళ్లకే ప్రాధాన్యతనిచ్చిన అధికారులు

అచ్చంపేట నియోజకవర్గంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ఎన్ఆర్‌జీఎస్, ఎస్సీ కాంపోనెంట్, స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నియోజకవర్గంలోని మండలాలకు కోట్లలో నిధులు మంజూరయ్యా యి. అవి మార్చిలోగా పనులు ప్రారంభించకుంటే నిధులు తిరిగి వెనక్కి వెళ్లే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉదారంగా వ్యవహరించి సత్వరం అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చేయాలని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ రెవెన్యూ, ట్రాక్టర్ల యజమానులకు, ఇసుకను లోడింగ్ చేసే సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఉప్పునుంతల మండలంలోని మొల్గర, పెద్దాపూర్ రీచ్‌ల నుంచి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు ఇసుక వెళ్లేలా ప్రణాళికను రూపొందించారు. రవాణా, ఖర్చులు, లోడింగ్, అన్‌లోడింగ్, లేబర్ బత్తాను కలుపుకుని రూ. 3500 వరకు చెల్లించే విధంగా అందరితో మాట్లాడి ఒప్పించారు. రెవెన్యూ, పోలీసుల ఒత్తిడి ఇసుక తరలింపుదారులపై ఉండొద్దని కూడా సూచించారు. వాస్తవ పరిస్థితి ఇందుకు భిన్నంగా జరిగింది. ఇటీవల ఆయన అనారోగ్యానికి గురై ఆసుపత్రిలోనే ఉండాల్సి రావడంతో ఉప్పునుంతల తహసీల్దార్ కార్యాలయంలో అసలు ఆట మొదలైంది. అనుమతుల పేరిట అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుక కంటే మాఫియాకు కూడా అనుమతులిస్తూ ఒక్కో ట్రాక్టర్‌కు రోజుకు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్న అంశం బహిరంగ రహస్యంగా మారింది. మొల్గర, పెద్దాపూర్ రీచ్‌ల నుంచి తోడిన ఇసుక పరిమాణం అచ్చంపేట నియోజకవర్గంలోని మండలాల్లో వివిధ అభివృద్ధి పనులకు కావాల్సిన ఇసుక కంటే మూడు రెట్లు అధికంగా ఉన్నట్లు ఉన్నతాధికారుల ప్రాథమిక విచారణలో తేలినట్లు విశ్వసనీయ సమాచారం.

నడిగడ్డలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

» మండలిలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి
» నా మిత్రుడు రేవంత్‌కు విన్నవించినా పూర్తి కాలేదు
» మా నీళ్లు రంగారెడ్డికి తరలిస్తున్నారు
» కర్నూలు, కర్ణాటక వారిని అడుక్కోవాల్సిన పరిస్థితి


మండలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

అలంపూరుచౌరస్తా, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): నడిగడ్డలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కోరారు. గురువారం ఆయన శాసనమండలిలో మాట్లాడుతూ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి కనీసం రెండు పంటలకైనా నీరందించాలని కోరారు. ఒకవైపు మా నీటిని రంగారెడ్డికి తరలిస్తుంటే, తాము మాత్రం కర్నూలు, కర్ణాటక వారిని అడుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. 2006లో ప్రారంభమైన నెట్టెంపాడు పనులు నేటికీ పూర్తికాలేదన్నారు. రెండులక్షల ఎకరాలకు నీరందించడం లక్ష్యం అయినప్పటికీ, అలంపూరు నియోజకవర్గంలో 30వేల ఎకరాలకు నీరందించాల్సి ఉందన్నారు. కానీ ఎకరం కూడా తడవడం లేదన్నారు. ఇందుకోసం చిన్నోనిపల్లి రిజర్వాయర్‌కు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో లింకు పనులు పూర్తి చేస్తే అలంపూరు రైతాంగానికి నీరందే అవకాశం ఉందని చెప్పారు. ఇదే విషయాన్ని నా మిత్రుడు సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవించినా ఫలితంలేదన్నారు. ఇలాగే ఉంటే భవిష్యత్‌లో మండలి సీట్లు మారుతాయని నవ్వుతూ అన్నారు. రెండు నదుల మధ్య ఉన్న అలంపూరు రైతాంగానికి ఒకవైపు నీరందడంలేదు కానీ, ఇదే నీటిని రంగారెడ్డికి తరలిస్తున్నారన్నారు. 75ఏళ్లుగా నీటి కోసం కర్ణాటక, కర్నూలు వారిని అడుక్కోవడం ఏమిటని ప్రశ్నించారు. దేశంలో ఐదవ, రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠం అయిన జోగుళాంబ అమ్మవారి ఆలయంలో అవకతవకలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

మిర్చికి మద్దతు ధర కల్పించండి

అలంపూరు నియోజకవర్గంలో మిర్చిపంట ఎక్కువగా పండిస్తారని, మిర్చికి ఈఏడాది ధర లేక రైతులు అప్పులపాలయ్యే అవకాశం ఉందని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ కనీసం క్వింటాల్‌కు రూ.20వేలు ప్రకటిస్తే రైతులు బయటపడతారన్నారు. నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, అలంపూరు చౌరస్తాలో మినీ బస్సు డిపో ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. రైతులకు రుణమాఫీ చేయాలని కోరారు.


వనపర్తి పట్టణంలోని నాగవరం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు బోధిస్తున్న అంగన్‌వాడీ టీచర్

ఖాళీల భర్తీ లేనట్టేనా?

» అంగన్‌వాడీ నోటిఫికేషన్ కోసం నిరుద్యోగుల నిరీక్షణ
» వనపర్తిలో 43 టీచర్, 195 మంది ఆయా పోస్టులు ఖాళీ


వనపర్తిలోని శ్రీనివాసపురం అంగన్‌వాడీ కేంద్రం

వనపర్తి రూరల్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి మోక్షం లభించడం లేదు. ఏళ్లుగా టీచర్లు, ఆయాల పోస్టులు ఖాళీగా ఉండడంతో లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారం అందడం లేదు. ప్రభుత్వం ఇటీవల ఖాళీల భర్తీ ప్రక్రియ చేపడుతామని ప్రకటించడంతో మహిళలు నిరీక్షిస్తున్నారు. దీనికి తోడు ఇటీవల జిల్లాలో 60 ఏళ్లు పైబడిన టీచర్లు, ఆయాలు ఉద్యోగ విరమణ పొందడం, మరికొందరు మృతి చెందడంతో మరిన్ని ఖాళీలు ఏర్పడ్డాయి. ఆయాలు ఉన్న చోట్ల టీచర్లు లేరు. టీచర్లు ఉన్న చోట ఆయాలు లేరు.

ఖాళీలతో తంటాలు

జిల్లాలో మూడు ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. వనపర్తి, పెబ్బేరు, ఆత్మకూరు పరిధిలో 589 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో 589 మంది టీచర్లు ఉండాల్సి ఉండగా 546 మంది మాత్రమే ఉన్నారు. మిగతా 43 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదే మాదిరిగా 589 మంది ఆయాలు ఉండాల్సి ఉండగా 394 మంది పని చేస్తున్నారు. మిగతా 195 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చాలా కేంద్రాల్లో ఆయాలు లేకుండానే టీచర్లే కేంద్రాలను నడిపిస్తున్నారు. చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించాలన్న, పౌష్టికాహారాన్ని అందించడం కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయాలు లేని చోట టీచర్లే చిన్నారుల ఇళ్లకు వెళ్లి కేంద్రాలకు తీసుకొస్తున్నారు. కేంద్రానికి వచ్చిన తర్వాత వంట చేయడం వంటి పనుల్లో నిమగ్నం కావడంతో చిన్నారులు విద్యకు దూరమవుతున్నారు. కొన్ని కేంద్రాలలో పౌష్టికాహారాన్ని అందించి ఇంటికి పంపుతున్నారు.

జాబితా ఉన్నతాధికారులకు అందించాం

జిల్లాలో ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తవమే. ఇప్పటికే ఖాళీలపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం. ఎటువంటి ఆదేశాలు రాలేదు. టీచర్లు ఉన్న చోట ఎక్కువ మొత్తంలో ఆయాలు లేరు. ఆయాలు లేని చోట టీచర్లే చిన్నారులకు వంట చేస్తూ పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు.

- డీడబ్ల్యూవో సుధారాణి



దుందుభీపై బ్రిడ్జి పనులు ప్రారంభం


రఘుపతిపేట-రామగిరి దుందుభీ నది

» కల్వకుర్తి నుంచి తెలకపల్లి వరకు పూర్తయిన బీటీ రోడ్డు
» హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతో పలు ప్రాంతాల మధ్య తగ్గనున్న దూరం

6

రాబోయే కాలంలో వ్యవసాయ రంగంపైనే ఉద్యోగ అవకాశాలు

» మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి రూరల్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : రానున్న రోజుల్లో ఆహార ఉత్పత్తిలో దేశం అగ్రభాగాన నిలుస్తుందని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం శివారులోని వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముచ్చటించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వసతుల విషయంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు విని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చి రాబోయే కాలంలో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని, ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయ కళాశాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. నేను వ్యవసాయ పక్షపాతినని.. కళాశాల కోసం 20 ఎకరాల స్థలం కేటాయించి అన్ని వసతులతో అద్భుతమైన కళాశాల నిర్మించాలని కృషి చేశామని అన్నారు. రాబోయే రోజుల్లో విద్యారంగం పైనే ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అన్నారు. ఉద్యోగాలు సాధించిన ప్రతీ విద్యార్థి చదివిన కళాశాలను గుర్తుంచుకోవాలని అన్నారు. విద్యార్థినులను పేరు పేరున పరిచయం చేసుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, విజయ్ కుమార్, తిరుమల్, నాగన్న యాదవ్, హేమంత్, రాము తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులు సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు
» ఇన్‌చార్జి జీసీడీవో డిప్యుటేషన్ రద్దు
» అయినా విద్యాశాఖ కార్యాలయంలోనే విధులు
7

డీటీవో కోర్సుకు రిజిస్ట్రేషన్ చేసుకోండి

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించబోయే డిస్ట్రిక్ట్ టెక్నికల్ అఫీషియల్ (డీటీవో) కోర్సు కోసం ఏప్రిల్ 30లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోలపోగుల స్వాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు, ఎంపికల నిర్వహణ నేపథ్యంలో సాంకేతిక అధికారిగా వ్యవహరించేందుకు ఈ డీటీవో సర్టిఫికెట్ కోర్సు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కోర్సు వ్యవధి మే 13 నుంచి 30 వరకు ఆన్‌లైన్ తరహాలో ఉంటుందని, అలాగే కోర్సు ఫీజు రూ.3 వేలు ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ఆసక్తి కలిగిన క్రీడాకారులు, మాజీ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సిర్సనగండ్ల ఆలయంలో టెంకాయల వేలం

చారకొండ, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ చైర్మన్ ధేరం రామశర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం టెంకాయల వేలం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చెందిన నవీన్‌కుమార్ రూ.11.10 లక్షలకు వేలం దక్కించుకొన్నారు. గతేడాది కంటే రూ. 3లక్షలకు పైగా ఆదాయం తగ్గిందని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వీణధరి, ఆలయ మేనేజర్ నిరంజన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

పొరపాటును సరిదిద్దిన అధికారులు

» ఎల్‌ఆర్‌ఎస్ రుసుము తగ్గింపు

జడ్చర్ల, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్‌ఆర్‌ఎస్) రుసుములో జరిగిన పొరపాటును గురువారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మునిసిపల్ అధికారులు సరిదిద్దారు. మార్కెట్ విలువను గజానికి రూ.48లక్షలతో లెక్కించి ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు మొత్తం ఒక్కో ప్లాటుకు రూ.20కోట్లపైగా వచ్చింది. మునిసిపాలిటీలోని సర్వే నెంబరు 108లో ఒకే యజమానికి సంబంధించిన 200 గజాల చొప్పున ఉన్న రెండు ప్లాట్లను 400 గజాలుగా, మార్కెట్ విలువను ఏకంగా గజానికి రూ.48లక్షలతో లెక్కించారు. దీంతో ఒక్కో ప్లాటుకు ఎల్‌ఆర్‌ఎస్ రుసుము రూ.20 కోట్లకు పైగా వచ్చింది. దీంతో సదరు యజమాని ఖంగుతిన్నాడు. దీనిపై '400 గజాలకు రూ.20.50 కోట్లు' శీర్షికన బుధవారం ఆంధ్రజ్యోతిలో వార్త ప్రచురితమైంది. దీనిపై విచారణ చేపట్టాలంటూ జడ్చర్ల మునిసిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డికి హైదరాబాద్‌లోని డీటీసీపీ ప్రధాన కార్యాలయం అధికారులు సూచించారు. వివరాలను సేకరించి, జరిగిన పొరపాటును సరిదిద్దారు. ఒక్కో ప్లాటుకు ప్రస్తుతం రూ.31,034, మరో ప్లాటుకు రూ.31,291 ఫీజు వచ్చింది. రూ.కోట్లల్లో వచ్చిన ఎల్‌ఆర్‌ఎస్ రుసుము రూ.వేలల్లోకి రావడంతో సదరు యజమాని సంతోషం వ్యక్తం చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ రుసుము సరిదిద్దినట్లు మునిసిపల్ కమిషనర్ తెలిపారు.

వరకవుల నరహరిరాజుకు రంగస్థల సేవా పురస్కారం



వరకవుల నరహరిరాజును సన్మానిస్తున్న సభ్యులు

మహబూబ్‌నగర్ న్యూటౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ నాటక సమాజాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ రచయిత, సంగీత విద్వాంసులు వరకవుల నరసింహరాజుకు రంగస్థల సేవాపురస్కారం అందజేశారు. తెనాసస రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన పది మంది ప్రముఖ కళాకారుల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తరుపున నరసింహరాజును ఎంపిక కావడం విశేషం. దశాబ్దాలుగా నాటక రంగానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగానే ఈ పురస్కారం అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం రవీంద్రభారతి మినీహాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర సంగీత నాటక అకాడమి మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ల రాంచందర్ రావు, అధ్యక్షుడు సదానందం, ప్రధాన కార్యదర్శి సాధు శ్యాంప్రసాద్, డీఎస్ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

'ఆర్టీసీని అధోగతి చేసిందే కేసీఆర్'



మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ సంస్థను అధోగతి పాలు చేసిందే కేసీఆర్ అని ఐఎన్‌టీయూసీ అనుబంధ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక రెడ్‌క్రాస్ భవనంలో ఏర్పాటు చేసిన యూనియన్ రీజనల్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంస్థలో ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ బస్సులు కేసీఆర్ హయాంలోనే ఒప్పందం జరిగిందని, ఒక వేళ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి ఉంటే ఇప్పటి వరకు ఆర్టీసీ మొత్తం ఎలక్ట్రికల్ బస్సులతో ప్రైవేటు పరం జరిగేదని ఆరోపించారు. ఎలక్ట్రికల్ బస్సుల నిర్వాహణ ఆర్టీసీ సంస్థలకే అప్పగించాలని కోరామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే 2017 పీఆర్సీ 21 శాతం ఫిట్‌మెంట్ వచ్చిందని, 2021లో రావాల్సిన పీఆర్సీ ఇప్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన మహిళా సమాఖ్యలతో నిర్వహిస్తున్న బస్సులను మరిన్ని పెంచాలని, వాటి నిర్వహణ పూర్తిగా ఆర్టీసీ యాజమాన్యమే చూసుకుంటుందన్నారు. డిపో మేనేజర్లు కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని, సెలవులు మంజూరు చేయడంలేదన్నారు. కార్మిక సమస్యలపై ఊరుకునేది లేదని, 15 రోజుల్లో పరిష్కరించాలని, లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్రహం, జిల్లా అధ్యక్షుడు రాములుయాదవ్, అదనపు ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి, విజయబాబు, అహ్మద్‌ఖాన్, కుర్మయ్య, భాస్కర్, శ్రీనివాసులు, బాలయ్య, అరవింద్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

కవిత్వం ఉగాది పచ్చడిలా ఉండాలి



మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కవి కవిత్వం చెబితే ఉగాది పచ్చడిలా ఉండాలని జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు వి.మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పారిశ్రామిక వాడలోని ఫోరం కార్యాలయంలో సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కవి కప్పి చెబితే కవిత్వం అవుతుందని, విప్పి చెబితే విమర్శ అవుతుందని, పచ్చడి తాగితే తెలుగు సంవత్సరాది, మద్యం తాగితే ఇంగ్లిష సంవత్సరాది అని అన్నారు. కార్యక్రమంలో పాలమూరు సాహితి రాష్ట్ర అధ్యక్షుడు వల్లభాపురం జనార్దన్, లక్ష్మణ్ గౌడ్, జగపతిరావు, నస్కంటి నాగభూషణం, ఎల్లారెడ్డి, ఖాజామైనోద్దీన్, సూర్యనారాయణ, పులిజమున, వనజ, తైలం బాలకృష్ణ, రాజసింహుడు తదితరులు పాల్గొన్నారు.

34 రోజులైనా..

- » క్యాడవర్ డాగ్స్‌కు చిక్కని మరో ఆరుగురి ఆచూకీ
- » ఎస్‌ఎల్‌బీసీలో శిథిలాల కింద కూరుకుపోయిన లోకో ట్రైన్ వెలికితీత
- » మనోజ్‌కుమార్ కుటుంబానికి పరిహారం చెక్కు అందించిన అధికారులు



రెస్క్యూ బృందాలతో సమీక్షిస్తున్న ప్రత్యేకాధికారి శివశంకర్

దోమలపెంట, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో ప్రమాద ఘటన జరిగి గురువారానికి 34 రోజులు అవుతున్నా.. శిథిలాల కింద చిక్కుకున్న మరో ఆరుగురి ఆచూకీ లభించలేదు. ఫిబ్రవరి 22 నుంచి సహాయ బృందాలు నిర్విరామంగా శ్రమిస్తూనే ఉన్నారు. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది చిక్కుకోగా టీబీఎం మిషన్ ఆపరేటర్ గురుప్రీత్‌సింగ్ మృతదేహాన్ని మార్చి 9న బయటకు తీశారు. ఈ నెల 25న ప్రాజెక్టు ఇంజనీర్ మనోజ్‌కుమార్ మృతదేహాన్ని వెలికితీశారు. శిథిలాల కింద చిక్కుకున్న మరో ఆరుగురు కోసం అన్ని రకాల సాంకేతిక పరిజ్ఞానంతో రెస్క్యూ బృందాలు పనిచేస్తున్న కనుగొనలేకపోయారు. గురువారం మరోమారు క్యాడవర్ డాగ్స్ సొరంగంలోకి వెళ్లాయి. మనోజ్‌కుమార్ మృతదేహం దొరికిన చోటనే డాగ్స్ వాసన గుర్తించగా అక్కడ పూర్తిగా అడగు వరకు శిథిలాలను తొలగించారు. సహాయక చర్యల్లో పాల్గొనే రెస్క్యూ బృందాలకు ఎటువంటి ఆనవాళ్లు లభించలేదు.

ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో సమీక్ష

సొరంగంలో చిక్కున్న వారి ఆచూకీ కనుగొనేందుకు సహాయక చర్యల పనితీరుపై ప్రభుత్వం నియమించిన ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి అధ్యక్షతన ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ వద్ద కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సహాయక చర్యలో పాల్గొనే రెస్క్యూ బృందాల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం 11 ఏజెన్సీలకు చెందిన వారు మూడు షిఫ్టుల్లో 600 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. సొరంగంలో వెలువడుతున్న శిథిలాలను ఎప్పటికప్పుడు లోకో ట్రైన్‌తో బయటకు తరలిస్తున్నట్లు చెప్పారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనులు చేపడుతున్నందుకే పురోగతి వస్తుందన్నారు. సమీక్షలో ఆర్మీ అధికారి వికాస్ సింగ్, మేజర్ డాక్టర్ విజయ్‌కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, ఎస్‌డీఆర్‌ఎఫ్ అధికారి గిరిధర్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి చంద్ర, హైడ్రా, ర్యాట్ హోల్ మైనర్స్ జేపీ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిహారం చెక్కు అందజేత

ఇంజనీర్ మనోజ్ కుమార్ మృతదేహాన్ని ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బంగర్‌మావు గ్రామంలో కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రభుత్వపరంగా రూ.25 లక్షల చెక్కును రెవెన్యూ అధికారులు భార్యకు అందించారు.

లోకో ట్రైన్ వెలికి తీత



శిథిలాల కింద నుంచి వెలికితీసిన లోకో ట్రైన్

శిథిలాల కింద మునిగిపోయిన లోకో ట్రైన్ పూర్తిగా వెలికితీశారు. ట్రైన్ చుట్టూ మట్టి, బురద, ఇనుప పైపులు, గడ్డర్లను తొలగించారు. ట్రైన్ అడుగు భాగంలో ఏమైనా మృతదేహాలు చిక్కుకున్నాయన్న అనుమానంతో రెస్క్యూ బృందాలు అక్కడ యంత్రాలతో కాకుండా మనుషులు తవ్వకాలు చేపట్టారు. మృతదేహాలు ఉన్నట్లయితే లోకో ట్రైన్‌నూ ప్లాస్మా కటింగ్ చేసి బయటకు తీయాలనుకున్నారు. ఎటువంటి ఆనవాళ్లు దొరకకపోవడంతో శుక్రవారం యంత్రాలను ఉపయోగించి చిక్కుకున్న ప్రాంతం నుంచి బయటకు లాగివేసేందుకు రెస్క్యూ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇంకా 185 మీటర్ల వరకు శిథిలాలను తొలగించాల్సి ఉంది.

అనాథ పిల్లలకు అండగా ఉంటాం



ఆర్థిక సహాయం అందజేస్తున్న ఆర్మీ అంజి, మిత్రులు

కోడేరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూలు జిల్లా కోడేరు మండలంలోని రాజాపూర్ గ్రామంలో తల్లిదండ్రులు మృతి చెంది అనాథలుగా మారిన ముగ్గురు పిల్లలకు అండగా ఉండటానికి నాగులపల్లి చెందిన ఆర్మీ అంజి ముందుకొచ్చారు. రాజాపూర్‌లో రాము డు వారం రోజుల క్రితం మృతిచెందగా, అతని భార్య గతంలో మృతి చెందింది. దీంతో వారి ముగ్గురు కుమారులు అనాథలుగా మారారు. గురువారం ఆర్మీ అంజితో పాటు మిత్రులు చిర్కేపల్లి రమేష్, శ్రీనివాసులు, శివ, టీచర్ సిరాజుద్దీన్ పిల్లలకు రూ. 12వేల ఆర్థిక సహాయం అందించారు. శివ, తిరుపతి పాల్గొన్నారు.

మూడు రోజులుగా మధ్యాహ్న భోజనం బంద్

అయిజ, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మూడు రోజులుగా మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేయటం లేదు. మహిళా సంఘ సభ్యుల మధ్య నెలకొన్న వివాదం కారణంగా ఈ సమస్య చోటుచేసుకుంది. పాఠశాలలో దాదాపు 60 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. దీంతో గ్రామ యువకులు గురువారం మండల విద్యాధికారి రాములుకు ఫిర్యాదు చేశారు. పాఠశాలలో భోజన ఏర్పాట్లు జరగకపోతే రోడ్డెక్కాల్సి వస్తుందని తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం పాఠశాలలో భోజన ఏర్పాట్లు చేయిస్తామని ఎంఈవో హామీ ఇచ్చారు.

పరిశోధనలు ప్రామాణికంగా కొనసాగాలి

- » పాలమూరు యూనివర్సిటీ వీసీ శ్రీనివాస్
- » రాష్ట్రస్థాయి సెమినార్ ప్రారంభం
- » ఘనంగా ఉగాది వేడుకలు



జ్యోతి ప్రజ్వలన చేసి సెమినార్‌ను ప్రారంభిస్తున్న పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్

పాలమూరు యూనివర్సిటీ, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): పరిశోధనలు ప్రామాణికంగా కొనసాగాలని పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. గురువారం పీయూలోని ఆడిటోరియంలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో రీసెర్చ్ మెథడాలజీ అండ్ ప్రాజెక్ట్ రూపకల్పనపై రెండు రోజుల రాష్ట్ర స్థాయి సెమినార్ ప్రారంభించారు. కార్యక్రమానికి వీసీ హాజరై మాట్లాడారు. పరిశోధనలు ఇప్పటి కాలంలో చాలా అవసరమని, గణాంక సాధనాలను ఉపయోగించడం చాలా కష్టమని అన్నారు. పరిశోధన పద్ధతి, ప్రాజెక్టు పని మార్గదర్శకత్వంపై రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్న వ్యాపార నిర్వహణ విభాగానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ ఎస్ఎన్ అర్జున్‌కుమార్, కో కన్వీనర్ జావీద్ మొహమ్మద్ ఖాన్, డాక్టర్ నాగసుధ, కోఆర్డినేటర్ అరుంధతిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

కష్టసుఖాలను సమానంగా తీసుకోవాలి

కష్టసుఖాలను సమానంగా తీసుకోవాలని పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. గురువారం లైబ్రరీ ఆడిటోరియంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. ఆదిమానవుల నుంచి ఆధునిక మానవుడి జీవితానికి అన్ని వేళలఆయువు పోస్తున్న ప్రకృతి ప్రసాదించిన షడ్రుచుల సమ్మేళనమే ఉగాది పండుగని అన్నారు. అనంతరం విశిష్ట అతిథి గుంత లక్ష్మణ్ మాట్లాడుతూ సాంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించి భవిష్యత్ తరాలకు అందించాలని, సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినప్పటికీ మనం వచ్చిన మూలాలను మరిచిపోకూడదన్నారు. ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి రాజ్‌కుమార్, తెలుగు శాఖ అధికారి సంధ్యారాణి, చవ్వ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉపకార వేతనానికి విద్యార్థి ఎంపిక

యూనివర్సిటీలోని మైక్రో బయాలజీ విభాగంలో డాక్టర్ శాంతిప్రియ అజ్మీర పర్యవేక్షణలో పీహెచ్‌డీ చేస్తున్న పరిశోధక విద్యార్థి ముడావత్ రవి జాతీయ ఉపకార వేతనానికి ఎంపికయ్యాడు. గురువారం యూజీసీ, కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ ప్రతి సంవత్సరం మెరిట్ ఉన్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల జాబితాను విడుదల చేసింది. ఈ సందర్భంగా పీయూ వీసీ శ్రీనివాస్, ఇంచార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి అభినందించారు.

దుందుభీపై బ్రిడ్జి పనులు ప్రారంభం

- » కల్వకుర్తి నుంచి తెలకపల్లి వరకు పూర్తయిన బీటీ రోడ్డు
- » హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతో పలు ప్రాంతాల మధ్య తగ్గనున్న దూరం



దుందుభీ నదిలో నిర్మాణానికి అవసరమైన సామగ్రి, ఎక్స్‌కవేటర్లు

కల్వకుర్తి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలంలో ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే చుట్టూ పది కిలో మీటర్లు తిరిగి వెళ్లాల్సిందే. అధిక వర్షాలకు దుందుభీ నది పొంగడంతో వాహనాల రాకపోకలు, ఇబ్బందులతోపాటు పలు సమస్యలను ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్నారు. సమస్యలను దృష్టిలో ఉంచుకుని రఘుపతిపేట, రామగిరి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ.45కోట్లు మంజూరు అయ్యాయి. రఘుపతిపేట నుంచి గుండూరుకు, గుండూరు నుంచి తెలకపల్లికి డబుల్ రోడ్డుకు నిధులు మంజూరయ్యాయి. రోడ్డు పనుల్లో లింగాసానిపల్లి, రఘుపతిపేట సమీపంలో కొంతభాగం అసంపూర్తిగా ఉంది. రఘుపతిపేట, రామగిరి దుందుభి నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయ్యింది. దీంతో పనులు ప్రారంభమయ్యాయి. సిమెంట్, కంకర, ఐరన్ సైతం సంబంధిత కాంట్రాక్టర్లు తీసుకొచ్చారు.

బ్రిడ్జి నిర్మాణంతో తగ్గనున్న దూరం..

రఘుపతిపేట - రామగిరి మధ్యన హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టడంతో దూరం తగ్గనుంది. దుందుభీ నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయడంతో కల్వకుర్తి నుంచి తెలకపల్లి వరకు రవాణా సదుపాయం మెరుగుపడనుంది. ఈ మార్గం ద్వారా రఘుపతిపేట, రామగిరి, తెలకపల్లి, లింగాల, అంబటిపల్లి గ్రామాలు కొల్లాపూర్ నేషనల్ హైవేలకు కలవడంతోపాటు లింగాల - హైదరాబాద్‌కు దూరం తగ్గనుంది. ఈ ప్రాంతం అభివృద్ధి చెందనుంది.



గుండూరు, లింగసానిపల్లి మధ్యలో పూర్తయిన రోడ్డు

నెరవేరనున్న చిరకాల కల



రఘుపతిపేట-రామగిరి దుందుభి నదిపై వంతెన నిర్మాణం చేపడితే మా చిరకాల కల నెరవేనుంది. బ్రిడ్జి నిర్మాణానికి మాజీ ఎంపీ రాములు ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించారు. పనులను సంబంధిత అధికారులు నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలి.

-అంజయ్య, రఘుపతిపేట

పదవుల పందేరం..!

(5వ పేజీ తరువాయి)

భావన వ్యక్తమవుతోంది.

ఊరిస్తున్న మంత్రి పదవి

ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రస్తుతం 12 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో ఇప్పటివరకు ఒక్క మంత్రి పదవి మాత్రమే దక్కింది. గతంలో పాలమూరు జిల్లా నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహించేవారు. మరొకరికి ఇక్కడ పదవి ఇవ్వాలి. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా.. తర్వాత మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పలుమార్లు ప్రకటించారు. కానీ పార్లమెంట్ ఎన్నికలు ముగిసి కూడా ఏడాది కావస్తోంది. అయినా ఎప్పుడో తేలలేదు. ఉగాదిలోపు భర్తీ చేస్తామని చెబుతున్న నేపథ్యంలో.. మక్తల్ శ్రేణుల్లో ఆశలు పెరుగుతున్నాయి. దాదాపు ఆయనకు పదవి ఖరారైనట్లేనని చెబుతున్నప్పటికీ.. వేరే పదవి కూడా కట్టబెట్టవచ్చనే చర్చ కూడా నడుస్తోంది. ఎన్నాళ్లుగానో ఊరిస్తున్న పదవిని త్వరితగతిన వాకిటి శ్రీహరికి ఇవ్వాలనే డిమాండ్ కూడా వ్యక్తమవుతోంది. అలాగే పాలమూరుకు మరో పదవి కూడా రానున్నట్లు తెలుస్తోంది. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి డిప్యూటీ స్పీకర్ పదవి ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటివరకు ఈ విషయంలో ఎలాంటి స్పష్టత లేదు. ఆయన ఆ పదవి నప్పుతుందనే అనేవారు కూడా ఉన్నారు. మొత్తంగా ఉగాదిలోపు ఈ రెండు పదవులపై స్పష్టత రానుంది. అలాగే నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు. భర్తీ చేయకుండా తాత్సారం చేయడంతో ఎలాంటి ఉపయోగం లేదని కూడా అంటున్నారు.

మునిసిపాలిటీలకు ఆర్థిక సంఘం నిధులు

» మొదటి విడతగా రూ.9.23 కోట్లు

మహబూబ్‌నగర్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి పాలమూరులోని నగర పాలక సంస్థతో పాటు ఎనిమిది మునిసిపాలిటీలకు 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం మంజూరు చేసింది. గురువారం మొదటి విడత నిధులకు కేంద్రం పరిపాలన అనుమతులు ఇచ్చింది. ఇందులో టైడ్, అన్‌టైడ్ కింద మొత్తం రూ.9,23,58,000 నిధులను మంజూరు చేసింది. టైడ్ కింద వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైట్స్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు నిధులు ఖర్చుచేయాల్సి ఉండగా, అన్‌టైడ్ కింద మంజూరైన నిధులను ఇతరత్ర పనులకు వెచ్చించవచ్చు. పాలమూరు కార్పొరేషన్‌కు రూ.4.76 కోట్ల నిధులను మంజూరు చేయగా, జడ్చర్ల మునిసిపాలిటీకి రూ.1.18 కోట్లు, అయిజకు రూ.62.68 లక్షలు, అలంపూర్‌కు రూ.44.40 లక్షలు, వడ్డేపల్లికి రూ.35.38 లక్షలు, భూత్పూర్‌కు రూ.36.21 లక్షలు, కోస్గికి రూ.55.35 లక్షలు, మక్తల్‌కు రూ.56.82 లక్షలు, ఆత్మకూర్ మునిసిపాలిటీకి రూ.37.70 లక్షల నిధులను మంజూరు అయ్యాయి.

డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ రాములు, కంపెనీ ప్రతినిధులు

» 43 మంది ఎంపిక, నియామకపత్రాలు అందజేత

బిజినేపల్లి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం లోని ప్రభుత్వ ఎస్వీ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ డిగ్రీ కళాశాలలో గురువారం ఎస్‌కేఎస్ఎస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పి.రాములు తెలిపారు. హైదరాబాద్ చెందిన ఎంఎస్ఎస్ ఎలక్ట్రానిక్స్‌లో ఐఫోన్ అసెంబ్లింగ్ ఆపరేటర్స్‌గా పనిచేసేందుకు నిర్వహించిన వివిధ రకాల నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాబ్‌మేళాకు 135 మంది అభ్యర్థులు హాజరు కాగా 43 మందికి ఉద్యోగాలు దక్కినట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 26 రోజుల పాటు శిక్షణ, ఉచిత వసతి, రవాణా, భోజనం సౌకర్యం కల్పిస్తూ నెలకు రూ.17,200 జీతం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారిని అభినందించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



మర్రిపల్లి వద్ద జాతీయ రహదారిని పరిశీలిస్తున్న ఎన్‌హెచ్ డీఈఈ రమేష్, ఎస్ఐ శంషోద్దీన్

చారకొండ, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు చర్యలు తీసుకొంటామని నేషనల్ హైవే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఎన్‌హెచ్ డీఈఈ) రమేష్ అన్నారు. గురువారం మండలంలోని చారకొండ, మర్రిపల్లి, సారంబండ తండాల వద్ద ఉన్న మూలమలుపులను ఎస్ఐ శంషోద్దీన్‌తో కలిసి ఎన్‌హెచ్ డీఈ రమేష్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సారంబండ తండా సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న మూల మలుపుల వద్ద రెడ్‌లైట్ సిగ్నలు, బోర్డు సూచికలు ఏర్పాటు చేస్తామని అన్నారు. అదే విధంగా చారకొండలో హైస్కూల్ సమీపంలో, చెర్కుపల్లి చౌరస్తా వద్ద, మర్రిపల్లిలో జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకోకుండా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జాతీయ రహదారి పనుల్లో నాణ్యత లోపించకుండా పనులు చేపట్టాలని అన్నారు. ఆయన వెంట ఎన్‌హెచ్ ఏఈ కరుణాకర్, హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు అంగోత్ నరేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

క్రైం కార్నర్

పెద్ద చెరువు ఒడ్డున భారీ మొసలి

» పట్టుకున్న సాగర్ స్నేక్ సొసైటీ సభ్యులు


పెద్దమందడి చెరువులో పట్టుకున్న మొసలి

పెద్దమందడి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా, పెద్దమందడి పెద్ద చెరువు ఒడ్డున మత్స్యకారులకు భారీ మొసలి కనిపించింది. వారు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మత్స్యకారులు వెంకటన్న, రమేశ్, దర్శన్, రాఘవేందర్ గురువారం ఉదయం చేపల కాపలా కోసం చెరువు వద్దకు వెళ్లారు. ఆ సమయంలో చెరువు ఒడ్డున పడుకున్న ఓ భారీ మొసలి వారికి కనిపించింది. దీంతో భయందోళనలకు గురైన వారు వెంటనే మత్స్యకారుల సంఘం మండల అధ్యక్షుడు వాకిటి నరేశ్‌కుమార్‌కు సమాచారం అందించారు. ఆయన వెంటనే సాగర్ స్నేక్ సొసైటీ వ్యవస్థాపకుడు చీర్ల కృష్ణసాగర్‌కు ఫోన్ చేసి చెప్పారు. దీంతో అయన తన బృందంతో కలిసి పెద్ద చెరువు వద్దకు చేరుకొని, ఒడ్డుపై పడుకొని ఉన్న మొసలిని బంధించారు. ఈ సందర్భంగా కృష్ణ సాగర్ మాట్లాడుతూ పట్టుబడిన మొసలి ఏడు ఫీట్ల పొడవు, 80 కిలోల బరువు ఉందని తెలిపారు. అనంతరం వనపర్తి డీఎఫ్‌వో కేపీఎస్ ప్రసాద్‌రెడ్డికి సమాచారం ఇవ్వడంతో ఆయన కూడా అక్కడికి చేరుకొని మత్స్యకారులతో మాట్లాడారు. వేసవి కావడంతో చెరువుల్లో నీటి మట్టం తగ్గుతోందని, దీంతో అందులోని మొసళ్లు పొలాల్లోకి వస్తున్నాయని తెలిపారు. గొర్రెలు, పశువుల కాపరులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బంధించిన మొసలిని కృష్ణానదిలో వదిలివేస్తామని చెప్పారు. ఆయన వెంట పెద్దమందడి ఎస్‌ఐ యుగంధర్‌రెడ్డి, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ నరేశ్‌కుమార్, విజయ్ రాజు, సాగర్ స్నేక్ సొసైటీ సభ్యులు ఉన్నారు

ఒకే రోజు రెండు అగ్నిప్రమాదాలు


అగ్ని ప్రమాదంలో కాలిపోయిన మెడికల్ షాపు

పెబ్బేరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా, పెబ్బేరు మునిసిపాలిటీలో వేర్వేరు చోట్ల రెండు అగ్నిప్రమాదాలు జరిగాయి. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని రత్నయ్య కాంప్లెక్స్ పక్కనే ఉన్న ప్రజ్ఞ మెడికల్, జనరల్ స్టోర్‌లో బుధవారం రాత్రి 12 గంటల సమయంలో పొగలు వచ్చాయి. చుట్టు పక్కల వారు గమనించి దుకాణం యజమాని రవికుమార్ నాయుడుకు సమాచారం అందించారు. స్థానికుల సహాయంతో మంటలను అదుపు చేసేందుకు యత్నించారు. విషయం తెలుసుకున్న అగ్ని మాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదంలో రూ.10 లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు. అదే విధంగా సంత బజారులోని పండ్ల వ్యాపారి బజారయ్య ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగి కూలర్ కాలి బూడిదయ్యింది. సంఘటన స్థలాన్ని ఎస్‌ఐ హరిప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్, బీజేపీ నాయకులు పరిశీలించారు.

ప్రైవేట్ బస్సు, లారీ ఢీ

- డ్రైవర్‌కు తీవ్రగాయాలు



ఎదురెదురుగా వస్తూ ఢీకొన్న లారీ, బస్సు

మరికల్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా, మరికల్ మండలం, ఎల్లిగండ్ల గ్రామ స్టేజీ సమీపంలో ప్రైవేట్ బస్సు, లారీ ఎదురెదురుగా వస్తూ ఢీకొన్నాయి. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్‌ఐ రాములు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గురువారం తెల్లవారుజామున ఓ ప్రైవేట్ బస్సు రాయచూర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తోంది. అదే సమయంలో ఓ లారీ హైదరాబాద్ నుంచి రాయిచూర్ వైపు వెళ్తోంది. అంతర్రాష్ట్ర రహదారిపై రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తూ, మరికల్ మండలం ఎల్లిగండ్ల గ్రామ స్టేజీ సమీపంలో ఢీకొన్నాయి. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. బస్సులో ప్రయాణికులందరూ క్షేమంగా ఉన్నారు. స్థానికులు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో, ఎస్‌ఐ రాములు, సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. లారీ డ్రైవన్‌ను 108 అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ రాములు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష

కల్వకుర్తి/ వెల్దండ, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : డ్రంకెన్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష విధిస్తూ న్యాయాధికారి తీర్పు వెల్లడించారు. కల్వకుర్తి ఎస్‌ఐ జి.మాధవరెడ్డి, వెల్దండ ఎస్‌ఐ కురుమూర్తి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కల్వకుర్తి పట్టణంలోని నాగర్‌కర్నూల్ చౌరస్తాలో ఇటీవల నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో జంగారెడ్డిపల్లికి చెందిన మల్లేశ్, రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలంలోని వీరన్నపల్లికి చెందిన దేవేందర్ పట్టుబడ్డారు. గురువారం వారిని కోర్టులో హాజరుపర్చగా, ఐదు రోజుల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ ఫస్ట్‌క్లాస్ న్యాయాధికారి కావ్య తీర్పు వెల్లడించారు. అలాగే కల్వకుర్తి మండలం, భగత్‌సింగ్ తండాకు చెందిన ఇస్లావత్ శ్రీను ఇటీవల డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడటంతో పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం అతడిని కోర్టులో హాజరు పరచగా 4 రోజల జైలు శిక్ష, వంద రూపాయల జరిమానా విధిస్తూ న్యాయాధికారి తీర్పు వెల్లడించారు.

మొబైల్ లొకేషన్‌తో బ్యాగ్ రికవరీ


బ్యాగ్‌ను అందిస్తున్న పోలీస్ సిబ్బంది

మక్తల్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : ఓ ప్రయాణికుడు బస్టాండ్‌లో మరిచి పోయిన బ్యాగ్‌ను మొబైల్ లొకేషన్ ఆధారంగా పోలీసులు గుర్తించారు. ఈ సంఘటన గురువారం మక్తల్ బస్టాండ్‌లో జరిగింది. మహారాష్ట్రకు చెందిన శోభమ్మ పస్పుల గ్రామ సమీపంలోని వల్లభాపురం దత్తక్షేత్రానికి వెళ్లేందుకు మక్తల్ బస్టాండ్‌కు వచ్చారు. తన లగేజ్ బ్యాగ్‌ను బస్టాండ్‌లో మరచిపోయి ఆటో ఎక్కి వల్లభాపురానికి బయలుదేరారు. కొద్దిసేపటికి తాను బ్యాగ్ మరిచిపోయినట్లు గుర్తించి, బస్టాండ్‌కు తిరిగి వచ్చారు. అక్కడ తన బ్యాగ్ కనిపించకపోవడంతో మక్తల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే బ్యాగ్‌లో ఆమె మొబైల్ ఉండటం కలిసి వచ్చింది. ఎస్‌ఐ భాగ్యలక్ష్మీరెడ్డి ఆదేశం మేరకు ఆ మొబైల్ నెంబర్ ఆధారంగా బ్లూకోట్స్ పోలీసులు లొకేషన్‌ను గుర్తించారు. అది గుడిగండ్ల గ్రామానికి చెందిన ఆశప్ప వద్ద ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకొని మహిళకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆమె పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టుబుల్ బలరాం, నరేశ్ పాల్గొన్నారు.


రెండు ఆర్చీలతో గద్వాల రైల్వేస్టేషన్ ముఖ్యద్వారం



స్టేషన్ ముందు సాగుతున్న అభివృద్ధి పనులు

గద్వాల రైల్వేస్టేషన్‌కు మహర్దశ

» 'అమృత్ భారత్ స్టేషన్' ద్వారా అభివృద్ధి

» రూ.9.86 కోట్లు మంజూరు చేసిన కేంద్రం

గద్వాల అర్బన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : నిజాం నవాబుల పాలన కాలంలో, వందేళ క్రితం ఏర్పాటైన గద్వాల రైల్వేస్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 'అమృత్ భారత్ స్టేషన్' పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద గద్వాల రైల్వేస్టేషన్ అభివృద్ధి కోసం కేంద్రం దాదాపు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నిధుల ద్వారా చేపట్టిన పనులు ప్రస్తుతం శరవేగంగా సాగుతున్నాయి.

తొలి విడతలో రూ. 9.86 కోట్లు

గద్వాల రైల్వేస్టేషన్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తొలి విడతలో రూ.9.86కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో చేపట్టిన పనులకు రెండేళ్ల క్రితం అప్పటి నాగర్‌కర్నూల్ లోక్‌సభ సభ్యుడు పోతుగంటి రాములు, స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం లోక్‌సభ, పలు రాష్ట్ర శాసనసభల ఎన్నికల కోడ్ నేపథ్యంలో కొంతకాలం పనులు వాయిదా పడ్డాయి. కేంద్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ఈ పనులకు గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో గత ఏడాది సంబంధిత కాంట్రాక్టర్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. అందులో భాగంగా స్టేషన్‌లోని రెండు ప్లాట్ ఫాంల ఎత్తు పెంచి, కొత్త గ్రానెట్‌తో ఫుట్‌పాత్‌ను ఏర్పాటు చేశారు. ప్రయాణికులు వేచి ఉండే గదిని ఆధునికీకరించారు. వాటితో పాటు ప్లాట్ ఫాంపై ప్రయాణికులు వేచి ఉండేందుకు నూతన షెడ్లను నిర్మించారు. ఈ పనులన్నీ స్టేషన్ లోపల సాగుతుండగా, బయట వాహనాల పార్కింగ్‌ను మరింత విస్తరించి, విశాలమైన ప్లాట్ ఫాం ఏర్పాటు చేశారు.

ఎస్కలేటర్, రెండు వైపులా లిఫ్టులు

రైల్వే స్టేషన్లో ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్కలేటర్‌తో పాటు రెండు వైపులా లిఫ్టులను అందుబాటులోకి తేనున్నారు. స్టేషన్‌లోని రెండు ప్లాట్‌ఫాంలను కలుపుతూ నిర్మిస్తున్న 12 మీటర్ల ఫుట్‌ఓవర్ బ్రిడ్జి మీదుగా ప్రయాణికులు నేరుగా స్టేషన్ వెలుపలకు వచ్చే ఏర్పాటు చేయనున్నారు. స్టేషన్ ముఖ ద్వారాన్ని సైతం ఆధునికీకరించి, నాలుగు లేన్లుగా విస్తరించి రాకపోకలు సులువుగా సాగేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో ప్రధాన రహదారి నుంచి స్టేషన్‌లోకి వెళ్లేందుకు ఒకే దారి ఉండగా, ప్రస్తుతం దానిని నాలుగు లేన్లుగా విస్తరించి వెళ్లేందుకు, వచ్చేందుకు వేర్వేరు మార్గాలను సిద్ధం చేయనున్నారు. వీటితో పాటు స్టేషన్ ముఖద్వారం, పరిసరాన్నింటినీ సుందరీకరించే పనులు చేపట్టారు. స్టేషన్ ఆవరణలో గార్డెనింగ్, లైటింగ్, ఫౌంటైన్ పనులు కూడా ముమ్మరంగా సాగుతున్నాయి.

దీంతో స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని, మరిన్ని సౌకర్యాలు కలుగనున్నాయని ప్రయాణికులతో పాటు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



ప్లాట్‌ఫాం వైపు మార్గం

రైల్వేస్టేషన్‌కు అటు వైపు గద్వాల పట్టణం పెద్దఎత్తున విస్తరించిన నేపథ్యంలో స్టేషన్ రెండవ ప్లాట్‌ఫాం నుంచి కొత్త హౌసింగ్ బోర్డు కాలనీ వరకు ప్రయాణికులు రాకపోకలు సాగించేలా తగిన ఏర్పాట్లు చేయాలి. అటువైపు గూడ్స్ షెడ్ ఉన్నందున్న కాచిగూడ స్టేషన్ తరహాలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేసి, ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలి. పట్టణం జమ్మిచేడు వరకు విస్తరించడమే కాకుండా, కర్నూలు - హైదరాబాద్ ప్రధాన రహదారి అటువైపు ఉండటంతో అక్కడి నుంచి వచ్చే ప్రయాణికుల సంఖ్య పెరిగిన విషయాన్ని అధికారులు గుర్తించారు. - ఎస్వీ రమణ, గద్వాలవాసి

రెండు వైపులా పార్కింగ్ అవకాశం

స్టేషన్‌లో పార్కింగ్ చేసే వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగినందున సగం వాహనాలు షెడ్డు బయట ఎండలోనే ఉంటున్నాయి. సమస్య పరిష్కారానికి స్టేషన్‌కు అటువైపు కూడా మరొక పార్కింగ్ షెడ్డు ఏర్పాటు చేయాలి. కొత్త హౌసింగ్ బోర్డు కాలనీ ప్రధాన రహదారి మీదుగా స్టేషన్‌లోకి వచ్చేందుకు ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నందున, అటువైపు కూడా పార్కింగ్ సౌకర్యం కల్పించడం అనివార్యంగా గుర్తించాలి.



- శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయుడు, గద్వాల

కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

» ఇన్‌చార్జి జీసీడీవో డిప్యుటేషన్ రద్దు

» అయినా విద్యాశాఖ కార్యాలయంలోనే విధులు

» తమను నిత్యం వేధిస్తున్నారంటూ ఎస్‌వోల ఆవేదన



డీఈవో కార్యాలయం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : డిప్యుటేషన్ రద్దు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసి నెల రోజులు కావస్తున్నా, ఆమె పట్టించుకోవడం లేదు. పాఠశాలకు వెళ్లకుండా విద్యాశాఖ కార్యాలయంలోనే ఇన్‌చార్జి జీసీడీవో (గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్)గా విధులు నిర్వర్తిస్తున్నారు. పైగా కేజీబీవీలకు సంబంధించిన బిల్లులపై సంతకాలు చేయకుండా తమను వేధిస్తున్నారంటూ ఎస్‌వోలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమీషన్ ఇస్తేనే బిల్లుపై సంతకం చేస్తానంటున్నారని ఆరోపిస్తున్నారు. ఇటీవల రాజాపూర్ కేజీబీవీలో ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ సంఘటనపై విచారణకు వెళ్లిన కమిటీ సభ్యులతో పాటు ఈమె కూడా వెళ్లారు. ఆ తర్వాత నివేదిక ఇచ్చేందుకు కలెక్టర్ వద్దకు వెళ్లిన కమిటీ సభ్యుల వెంట ఈమె కూడా ఉన్నారు. ఆ సమయంలో ఈమె ఎవరు అని కలెక్టర్ కమిటీ సభ్యులను ప్రశ్నించగా, ఇన్‌చార్జి జీసీడీవో అని వారు చెప్పారు. దీంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. విధుల నుంచి రిలీవ్ చేశాం, పాఠశాలకు వెళ్లాలని చెప్పాం కదా? మళ్లీ ఎందుకు వచ్చావు అని మందలించినట్లు సమాచారం. ఇంత జరిగినా ఆమె మాత్రం సీటును వదలడం లేదు.

విధులకు రావద్దని ఉత్తర్వులు ఇచ్చాం

ప్రవీణ్‌కుమార్, డీఈవో, మహబూబ్ నగర్ : కేజీబీవీల పర్యవేక్షణకు అధికారి లేకపోవడంతో ఆమెను ఇన్‌చార్జి జీసీడీవోగా తీసుకున్నాం. కానీ పలు ఆరోపణలు రావడంతో ఆ ఉత్తర్వులను రద్దు చేశాం. పాఠశాలకు వెళ్లాలని సూచించాం. ఆమె ఎస్‌వోలను బెదిరిస్తుందన్న విషయం నా దృష్టికి రాలేదు. వద్దని చెప్పినా పట్టించుకోకుండా ఎస్‌వోలను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు.

ఉత్తర్వులు ఇచ్చినా..

జీసీడీవోగా విధులు నిర్వహించవద్దంటూ ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలను ఆమె పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్ పాఠశాలకు వెళ్లాల్సిన ఆమె, సమగ్ర శిక్ష కార్యాలయంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వెళ్లిన 'ఆంధ్రజ్యోతి'తో ఎస్‌వోలు తమ గోడును వెళ్లబోసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? పై అధికారులకు రాసి పంపిస్తే మీ ఉద్యోగాలు పోతాయి ఏమనుకుంటున్నారో అంటూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర టీచర్ల ముందు తమను ఇష్టం వచ్చినట్లు మాటలు అంటోందని కన్నీరు పెట్టుకున్నారు. గతంలో పని చేసిన అధికారులెవరూ తమను ఇంతలా వేధించలేదని చెప్పారు. నిత్యం ఏదో ఒక సాకుతో తమను ఇబ్బంది పెడుతోందని తెలిపారు. బిల్లులుకూడా పాస్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కార్యాలయంలోనే ఉన్న జీసీడీవోను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా, తాను ఎవరినీ బెదిరించడం లేదన్నారు. ఎస్‌వోల దగ్గరకు వచ్చి, నేను ఎవరిని బెదిరించానో ఇక్కడే చెప్పండి అంటూ కార్యాలయంలోకి వెళ్లిపోయింది.

పంటలను కాపాడాలి

» వచ్చేనెల చివరి వరకు సాగునీరివ్వాలి

» కలెక్టరేట్ ముందు రైతుల ఆందోళన


కలెక్టరేట్ ముందు ఆందోళన చేస్తున్న రైతులు

గద్వాల, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి.. కాపాడాల్సిన బాధ్యత మీదే అంటూ రైతులు గురువారం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. మండల పరిధిలోని కొత్తపల్లి, గుంటిపల్లి, రేకులపల్లి, చెనుగోనిపల్లి గ్రామాలకు చెందిన దాదాపు వంద మందికి పైగా రైతులు కలెక్టరేట్ వద్దకు చేరుకొని గోడు వెళ్లబోసుకున్నారు. గత ఏడాది క్రాప్ హాలిడే ప్రకటించుకున్నామని, ఈ ఏడాది కూడా క్రాప్ హాలిడేనే అనుకున్నామని వారు తెలిపారు. కానీ ఏప్రిల్ వరకు సాగునీరందిస్తామని ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రకటించడంతో ఆశతో వరి సాగుచేశామన్నారు. వారబందీ పద్ధతిలో వారానికి నాలుగు రోజులు సాగునీరు అందించారని, నెల తిరగక ముందే మూడు రోజులకు మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుం రోజున్నర కూడా ఇవ్వడం లేదన్నారు. జూరాల కాలువపై 1, 2, 3, 4వ డిస్ట్రిబ్యూటర్ల పరిధిలోనే ఈ పరిస్థితి ఉంటే, దూరంగా ఉన్న రైతుల పరిస్థితి మరింత అధ్వానంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ డిస్ట్రిబ్యూటర్లలోనూ చివరి ఆయకట్టుకు నీరందక పంటలు ఎండిపోతున్నాయని వివరించారు. అధికారుల సూచనతోనే పంటలు సాగు చేశామని, వాటిని కాపాడే బాధ్యత కూడా వారిదేనని తేల్చి చెప్పారు. ఎకరానికి రూ.35 వేల వరకు పెట్టుబడి పెట్టామని, మూడు నెలలుగా రాత్రింబవళ్లు కాపలా ఉన్నామని తెలిపారు. చివరి దశలో పంట ఎండిపోతోందని, ఆదుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు.

ముస్లింలకు మరిన్ని సంక్షేమ పథకాలు

» రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్


ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్

పాన్‌గల్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలతో పాటు ముస్లిం సోదరులకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. వనపర్తి జిల్లా, పాన్‌గల్ మండల కేంద్రంలోని జామియా మసీదులో గురువారం ఏర్పాటు ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు చేయూతనిస్తోందన్నారు. ఏమైనా సమస్యలను ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లాలో 40.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత

మహబూబ్‌నగర్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎండల తీవ్రత కొనసాగుతూనే ఉన్నది. గురువారం వనపర్తి జిల్లా కానాయపల్లిలో 40.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. జోగుళాంబ గద్వాల జిల్లాలో ధరూర్, కేటీదొడ్డిలలో 39.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. మహబూబ్‌నగర్ జిల్లాలో 39 డిగ్రీలు, నారాయణపేట, నాగర్‌కర్నూలు జిల్లాల్లో 37 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

కారు ఆపి నగదు, సెల్‌ఫోన్లు చోరీ

గోపాల్‌పేట, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : గుర్తు తెలియని వ్యక్తులు రహదారిపై వెళ్తున్న కారును ఆపి, ప్రయాణికుల నుంచి నగదు, సెల్‌ఫోన్లను ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన వనపర్తి జిల్లా, గోపాల్‌పేట మండల పరిధిలో జరిగింది. ఎస్‌ఐ నరేశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన షేక్ మహమ్మద్, బోయ ఆంజనేయులు కారులో మిర్యాలగూడకు వెళ్లి వస్తున్నారు. వారు వెళ్తున్న కారును గురువారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో బుద్దారం గ్రామ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డుకు అడ్డంగా నిలబడి కారును ఆపారు. కారులోని షేక్ మహమ్మద్, బోయ ఆంజనేయులును బెదిరించి, రూ.3 వేలు, రెండు సెల్‌ఫోన్లను లాక్కొని పారిపోయారు. ఈ మేరకు బాధితులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వేర్వేరు చోట్ల ఇద్దరి అదృశ్యం

తిమ్మాజిపేట/ పెద్దమందడి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, తిమ్మాజీపేట మండల పరిధిలోని చేగుంట గ్రామంలో ఓ యువతి, వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలో ఓ బాలుడు అదృశ్యం అయ్యారు. తిమ్మాజీపేట ఎస్‌ఐ నరేందర్‌రెడ్డి, పెద్దమందడి ఎస్‌ఐ యుగంధర్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చేగుంట గ్రామానికి చెందిన సంజీవ భార్య పదేళ్ల క్రితం చనిపోయింది. దీంతో వారి కుమార్తె రాజేశ్వరి పెద్దనాన్న వెంకటయ్య ఇంట్లో ఉండి చదువుకుంటూ, టైలరింగ్ నేర్చుకుంటోంది. ఈ నెల 23న ఆయన హైదరాబాద్‌కు వెళ్లాడు. 24న తెల్లవారుజామున 3 గంటల సమయంలో భార్య మేఘమాల నిద్రలేచి చూడగా, రాజేశ్వరి కనిపించలేదు. ఈ విషయాన్ని ఆమె ఫోన్ ద్వారా వెంకటయ్యకు తెలిపింది. దీంతో ఆయన గ్రామానికి చేరుకొని చుట్టుపక్కల ఇళ్లలో వెతికారు. బంధువులను విచారించినా ఆచూకీ తెలియలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

● వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలుడు (16) జంగమాయపల్లి గ్రామానికి చెందిన వంగూరి రామచంద్రయ్య వద్ద గొర్రెల కాపరిగా పని చేస్తున్నాడు. బుధవారం ఉదయం బాత్‌రూమ్‌కు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన బాలుడు తిరిగి రాలేదు. దీంతో చుట్టుపక్కల వెతికిన ఆయన బాలుడి తండ్రికి విషయం తెలిపారు. వారు బంధువులు, తెలియిన వారి ఇళ్లలో ఆరా తీయగా ఫలితం లేకపోయింది. దీంతో గురువారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

తప్పుడు పత్రాలతో భూ బదలాయింపు

» ముగ్గురిపై కేసు నమోదు, ఇద్దరి అరెస్టు

గట్టు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : తప్పుడు పత్రాలతో భూమిని బదలాయించుకున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కేటీ మల్లేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా, తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బోయ బొంతల పెద్ద హన్మంతుకు మిట్టదొడ్డి శివారులో 4.12 ఎకరాల పొలం ఉంది. ఆయన 1992లో మృతి చెందగా, అతడి పేరున ఉన్న పొలాన్ని ముగ్గురు తమ్ముళ్ల బొంతల చిన్న హన్మంతు అలియాస్ గజ్జన్న, బొంతల దుబ్బరాముడు, బొంతల గోకారి సమానంగా అనుభవిస్తున్నారు. వారిలో బొంతల గోకారి కొడుకు రామలింగయ్య తన పెద్దనాన్న పొలాన్ని కాజేయడానికి పన్నాగం పన్నాడు. రాయచూరు పెద్ద హన్మంతు అనే వ్యక్తికి సంబంధించిన ఆధార్‌కార్డులో అతడి పేరును బొంతల హన్మంతుగా మార్పించాడు. దాని సాయంతో 2018లో ధరణి పోర్టల్‌లో భూమిని బదలాయించాడు. ఆ తర్వాత 2021లో తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బైని ఆంజనేయులు, మిట్టదొడ్డి నరసింహులు సహాయంతో ఆ భూమిని రాయచూర్ పెద్ద హన్మంతు పేరున ఉన్న భూమిని తన పేరుకు మార్చుకున్నాడు. ఈ విషయంపై బొంతల చిన్న హన్మంతు, అలియాస్ గజ్జన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టిన పోలీసులు గురువారం బొంతల రామలింగయ్యతో పాటు, బైని ఆంజనేయులును అరెస్టు చేశారు. వారిని గద్వాల కోర్టులో హాజరు పరిచి, న్యాయాధికారి ఉత్తర్వుల మేరకు రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులోని మరో వ్యక్తి నరసింహులు పరారీలో ఉన్నాడని ఎస్‌ఐ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

ధరూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : ఏ పనీ చేయకుండా తిరుగుతున్నావంటూ కుటుంబసభ్యులు మందలించడంతో ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా, ధరూర్ మండల పరిధిలోని కోతులగిద్ద గ్రామంలో గురు వారం జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ హాసేన్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన అరవింద్ (17) ఏ పనీ చేయకుండా ఖాళీగా తిరుగుతూ ఉండేవాడు. ఈ విషయంపై కుటుంబసభ్యులు గురువారం అతడిని మంద లించారు. దీంతో అతడు క్షణికావేశానికి గురై సమీపంలోని పంట పొలానికి వెళ్లి పురుగుల మందు తాగాడు. స్థానికులు గమనించి అంబులెన్స్‌లో గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు అతడి అన్న నరసింహ ఫిర్యాదు చేయడంతో, కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

ఇంటర్వ్యూ..

అడిగిన వారికి పని కల్పించడమే ఉపాధి హామీ పథకం లక్ష్యం

- చంద్రసిద్ధార్థ, ఏపీవో, తాడూరు



తాడూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : పని లేక ఇబ్బంది పడే ప్రతీకూలీకి పని కల్పించడమే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్దేశమని ఏపీవో చంద్రసిద్ధార్థ అన్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 8,396 జాబ్‌కార్డులకుగాను 15,469మంది ఉన్నారని ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.

ప్రస్తుతం ఉపాధి హామీ ద్వారా ఎలాంటి పనులు చేపడుతున్నారు ?

ఇటీవల కాలంలో ఉపాధి హామీ ద్వారా గ్రామాల్లో రైతులకు సంబంధించి వ్యవసాయ భూములను చదును చేయడం, కంపచెట్ల తొలగింపు, నాటిన మొక్కలకు ట్రీగార్డ్ ఏర్పాటు వంటి పనులు కొనసాగుతున్నాయి. మండలంలో 3వేలకు పైగా కూలీలు పనులకు హాజరవుతున్నారు.

మండలంలో ఎన్ని నర్సరీలు ఉన్నాయి?

మండలంలో 24 నర్సరీలను ఏర్పాటు చేశాం. ఈ ఏడాది లక్షా 50వేల మొక్కలను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రస్తుతం అన్ని నర్సరీలలో మొక్కల ఎదుగుదలలో ఉన్నాయి. వచ్చే వర్షాకాలం నాటికి మొక్కలు నాటేందుకు వచ్చే అవకాశం ఉంది.

పనుల ఎంపికకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే ప్రతీ పని పది మందికి అవసరమయ్యే విధంగానే ఉంటుంది. పనుల ఎంపికకు సంబంధించి గ్రామ సభ ఆమోదంతోనే చేపట్టే పనులను ముందుగానే గుర్తించి వాటిని పూర్తి చేసే విధంగా ముందుకెళ్తాం. ప్రధానంగా పొలాలకు వెళ్లే బాటలు, గ్రామాల మధ్య ఉండే లింకు రోడ్లు వంటి వాటిని అభివృద్ధి చేయడంతో పాటు చెరువు కట్టలపై కంపచెట్ల తొలగింపు, మొక్కలు నాటడం వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. రైతులకు ఉపయోగపడే పనులు చేపడుతున్నాం

న్యూస్ బాక్స్

గ్రామీణ క్రీడలు ప్రోత్సహించాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న కేపీఎన్ రెడ్డి

వంగూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : క్రీడలతో శారీరక, మానసిక వికాసంతో పాటు ఐక్యత, స్నేహం పెంపొందుతాయని వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీఎన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పోల్కంపల్లిలో క్రికెట్ పోటీలను కేవీఎన్‌రెడ్డి, సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మచారి, క్యామ మల్లయ్య, పండిత్‌రావు, రమేష్‌గౌడ్, రవీంద్రనాథ్, రాజశేఖర్, లక్ష్మణ్, జావీద్, షఫీ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

కల్వకుర్తి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : కల్వకుర్తి పట్టణ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని 8వ వార్డులో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో డీఎంఎస్‌టీ నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పనులు సకాలంలో, నాణ్యతగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, నాయకులు రామకృష్ణయ్య, లక్ష్మయ్య, ఖాదర్, హుసేన్, లక్ష్మారెడ్డి, సంతు యాదవ్ ఉన్నారు.

పాఠశాలకు జిరాక్స్ మిషన్ అందజేత

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల ప్రాథమిక పాఠశాలకు టీచర్ ఆనంద్‌తో కలిసి గ్రామ మాజీ ఎంపీటీసీ అర్జునయ్య హెచ్‌పీ ప్రింటర్ కం జిరాక్స్ మిషన్‌ను విరాళంగా అందజేశారు. గురువారం మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి దాతలను శాలువాతో సన్మానించి అభినందించారు. ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు దాతలు ముందుకు వచ్చి తమ వంతుగా సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మద్దిలేటి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు పశువుల సంత వేలం

అచ్చంపేటటౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటి పరిధిలోని పశువుల సంత వేలం వేయనున్నట్లు మునిసిపల్ కమిషనర్ యాదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 పశువులు, మేకలు, గొర్రెల సంత వేలంపాట మునిసిపల్ కార్యాలయం ఆవరణలో ఈ నెల 29న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు రూ.10లక్షల నగదు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

వెల్దండ, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బీఆర్ఎస్ నాయకులను గురువారం పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో నాయకులను స్టేషన్‌కు తరలించి సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు నిరంజన్, అశోక్, నాగయ్య, శేఖర్, అంజయ్య, సాయిలు, వెంకటయ్య, రవి, జగన్ ఉన్నారు.



తాడూరు మండలం సిర్సవాడలో ఇటీవల చోరీకిగురైన ఇంట్లో పగులగొట్టి ఉన్న బీరువా

ఇంటికి తాళం వేశారో ...

కన్నం ఖాయం

- తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు
- ఇటీవల చెలరేగిపోతున్న దొంగలు
- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

తాడూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : నెల రోజులుగా మండలంలో తాళాలు వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా దొంగలు తాళాలు విరగ్గొట్టి చోరీలకు పాల్పడుతున్న ఘటనలు నెలకొంటున్నాయి. ఈ తరుణంలో ఇంటికి తాళం వేసి ఉంటే ప్రయాణం పూర్తి చేసుకుని వచ్చే వరకు ఇంటికున్న తాళం విరిగిపోయి బీరువా మొత్తం చెల్లాచెదురై ఉన్న బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు ఎత్తుకెళ్తున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. వేసవి కాలం రావడంతో దొంగలకు అదునుగా మారనుంది. ఈ మధ్య కాలంలోనే 20రోజుల క్రితం తాడూరు మండలం పాపగల్ గ్రామంలో ఒకే రోజు మూడు ఇళ్లల్లో చోరీ జరిగింది. తాళం వేసిన ఉన్న ఇళ్లలో తాళాలు విరగ్గొట్టి ఇంట్లో ఉన్న మూడు తులాల బంగారు, కొంత నగదు తీసుకెళ్లగా శెట్టి అనే వ్యక్తి ఇంట్లో 30తులాల వెండి, 20వేల రూపాయలు కాజేశారు. అదేవిధంగా పర్వతాలు అనే వ్యక్తి ఇంట్లో రెండు బియ్యం సంచులతో పాటు కొంత నగదును సైతం ఎత్తుకెళ్లారు. ఇది జరిగిన వారం రోజుల వ్యవధిలోనే సిర్సవాడలో మల్లయ్య అనే వ్యక్తి ఇంటికి తాళం వేసి బంధువుల వెంట మన్యంకొండ దేవాలయానికి వెళ్లి మరుసటి రోజు వచ్చే సరికల్లా ఇంటికి ఉన్న తాళం విరిగిపోయింది. లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో ఉన్న మూడున్నర తులాల బంగారు, రెండు జతలకు సంబంధించిన 30తులాల గొలుసులు, 20వేల నగదు చోరీకి గురైంది. దీంతో బాధితులందరూ పోలీసులను సంప్రందించగా హుటాహుటిన స్పందించి క్లూస్‌టీమ్స్‌తో ఆధారాలు సేకరించారు. అయినప్పటికీ చోరీకి సంబంధించిన దొంగల ఆనవాళ్లు ఎక్కడా లభించని పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం ఆకునెల్లికుదురు గ్రామ సమీపంలో ఉన్న రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని హుండీ చోరీకి గురైంది. దీంతో చోరీకి పాల్పడ్డ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టుకు అప్పగించగా రిమాండ్ విధించింది. పరిస్థితులన్నింటినీ దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ప్రజలు చోరీల పట్ల అప్రమత్తంగా ఉండి అనుమానితులు కనబడితే పోలీసులకు సమాచారమివ్వడంతో పాటు ఎక్కడికైనా ఊరి ప్రయాణాలు చేసినట్లయితే ఇంటి ఇరుగుపొరుగు వారికి సమాచారమిస్తే ఇలాంటి సంఘటనలు జరగకుండా నివారించవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు. ఏదేమైనా ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ప్రస్తుతం కొన్ని రోజులుగా మండలంలో అక్కడక్కడ తాళాలు వేసి ఇళ్లే లక్ష్యంగా దొంగలు చోరీలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. కావున గ్రామాల్లోని ప్రజలు ఇతర ప్రదేశాలకు ప్రయాణాలు చేస్తున్న క్రమంలో ఇంటి పక్కల వారికి సమాచారమిచ్చి కంట కనిపెడుతూ ఉండమని చెప్పడంతోపాటు అవసరమైతే మాకు సమాచారమివ్వాలి. జరిగిన చోరీలకు సంబంధించి క్లూస్‌టీమ్స్‌తో ఆధారాలు సేకరించి విచారణ జరుపుతున్నాం. చోరీ పాల్పడ్డటువంటి వ్యక్తులు దొరికిన వెంటనే రికవరీ అయ్యే అవకాశం ఉంటుంది. జరుగుతున్న పరిస్థితులను గమనించి గ్రామాల్లో సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకుంటే కొంతమేర చోరీలను అరికట్టే అవకాశం ఉంటుంది. ఈ సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించి అన్ని గ్రామాల్లో ప్రజలకు, గ్రామ పెద్దలకు అవగాహన కల్పించి ఏర్పాటు చేస్తున్నాం. రాత్రివేళల్లో ప్రధాన రహదారుల వెంట పెట్రోలింగ్ చేస్తున్నాం. ప్రధానంగా గ్రామాల్లో ఉండే పెద్ద పెద్ద ఆలయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఎలాంటి అవసరం ఉన్న పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలి.

- గురుస్వామి, ఎస్ఐ, తాడూరు

మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ అమరేందర్

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : బాబు జగ్జీవన్‌రాం, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దళిత, ప్రజా సంఘాలు సహకరించాలని అదనపు కలెక్టర్ అమరేందర్ కోరారు. మహనీయుల జయంతి వేడుకలను పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్ దళిత, ప్రజాసంఘాల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. అంతకు ముందు దళిత ప్రజా సంఘాల నాయకులు జయంతి ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రాం జయంతి, 14న డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫోరం జాతీయ అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు, సీనియర్ దళిత నాయకులు వార్దెన్‌చెన్నయ్య, ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కొల్ల శివ, ఎంఎస్‌పీ జిల్లా కన్వీనర్ గూట విజయ్, మాదిగ జేఏసీ జిల్లా కన్వీనర్ వంగూరి జయశంకర్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న, బీఎంపీ జిల్లా కన్వీనర్ గడ్డం విజయ్, దళిత సంఘాల నాయకులు కళ్యాణ్, సంకి కురుమయ్య, నాగన్న, చంద్రస్వామి, జిలకర బాలస్వామి, మంతటి గోపి పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న దళిత, ప్రజా సంఘాల నాయకులు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే మహిళలకు రూ.2500 నగదు, నిరుద్యోగులకు భృతి, విద్యార్థులకు స్కూటీ వంటి హామీలు నేటికీ వాటి ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని సర్వే చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరీ చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, కె.గీత, బి.ఆంజనేయులు, ఎం.ఆంజనేయులు, సభ్యులు ఎం.శ్రీనివాసులు, డి.ఈశ్వర్, శివవర్మ, రామయ్య, అశోక్, దశరథం, బాలస్వామి, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా అయ్యప్ప దీక్ష కమిటీ ఎన్నిక



అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి నియోజకవర్గ కమిటీ సభ్యులతో జాతీయ అధ్యక్షుడు రాజు దేశ్ పాండే గురుస్వామి

కొల్లాపూర్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కొల్లాపూర్ నియోజకవర్గ కమిటీని గురువారం కొల్లాపూర్‌లో ఎన్నుకున్నారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షుడు రాజు దేశ్‌పాండే గురుస్వామి సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పటపర్ల శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్య దర్శిగా సాయిబాబా, గౌరవ అధ్యక్షులుగా రామచంద్ర గురుస్వామి, గౌరవ సలహాదారులుగా సుదర్శన్ శెట్టి, ఏఎంస్వామి, ఆకుతోట రాజశేఖర్ శెట్టి, కొండ శ్రీను, ఆముదాల రఘు శెట్టి, సహాయ కార్యదర్శిగా చందన, శ్రీను, ఉపాధ్యక్షులుగా విజయ భాస్కర్‌రెడ్డి, భాస్కర్ శెట్టి, తిరుపతయ్య, బాలయ్య, ప్రచార కార్యదర్శులుగా రామసుబ్బారెడ్డి, శ్రీకాంత్, సందీప్ గౌడ్, కోశాధికారులుగా విజయ్‌గౌడ్, గుర్రం రమేష్‌తో పాటు పది మందితో కమిటీని ఎన్నుకున్నట్లు జాతీయ అధ్యక్షుడు తెలిపారు. అయ్యప్ప ఆలయ అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

నాటకాలు ప్రజల చైతన్యానికి దోహదం



జిల్లా కేంద్రంలో ప్రపంచ రంగ స్థల దినోత్సవంలో పాల్గొన్న ఎస్ఐ గోవర్ధన్, కళాకారులు

- నాగర్‌కర్నూల్ ఎస్ఐ గోవర్ధన్

- కేసరి కళా వేదిక ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ రంగస్థల దినోత్సవం

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : సాహిత్యం, నాటకాలు సత్యం, ధర్మం, న్యాయం ప్రబోధించి ప్రజలను చైతన్యం చేస్తాయని నాగర్‌కర్నూల్ ఎస్ఐ గోవర్ధన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్‌హాలులో కేసరి కళా వేదిక ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల కళారుల దినోత్సవం నిర్వహించారు. కేసరి కళావేదిక అధ్యక్షుడు వెంకటపతి అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకలను స్థానిక ఎస్ఐ గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై కళాకారులను సన్మానించారు. సీనియర్ రంగస్థల కళాకారులు విష్ణుమూర్తి, కేశవాచారి, నాగేశ్వరరావు, సాయిబాబుగౌడ్, రామకృష్ణ, మల్లేశం, మల్లాజీ, పరంధాములు ఘన సన్మానం అందుకున్నారు. కార్యక్రమంలో నెలపొడుపు సాహిత్య వేదిక గౌరవ అధ్యక్షుడు కందికొండ మోహన్, కవి ఎదిరేపల్లి కాశన్న, సీనియర్ కళాకారులు విజయ్, జీకే వెంకటేష్, బాస వెంకటేశ్వర్లు, సౌభాగ్యలక్ష్మి, జయమ్మ, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహం ఆకస్మిక తనిఖీ

కందనూలు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికారి నాగర్‌కర్నూల్ సెక్రటరీ జి.సబిత కొల్లాపూర్ క్రాస్ రోడ్డులో ఉన్న వాత్సల్య అనాథ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలు ఆహారం సరిగ్గా అందించడం లేదని సాయంత్రం వేళ స్నాక్స్ కూడా అందించడం లేదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని అక్కడ ఉన్న సూపర్‌వైజర్‌ను ఆదేశించారు. అనంతరం సరస్వతి టెంపుల్ ఆవరణలో ఉన్న అనాథాశ్రమం బాలురను సందర్శించి అక్కడ వారికి కల్పిస్తున్న వసతుల గురించి సూపర్‌వైజర్‌ను అడిగి తెలుసుకున్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మస్తాన్ ఎన్నిక

అచ్చంపేటటౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : అచ్చంపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా న్యాయవాది సూర్యపల్లి మస్తాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో గురువారం అసోసియేషన్ సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా సుధాకర్, కోశాధికారిగా భాస్కర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా మల్లేష్, మహిళా ప్రతినిధిగా సరితలను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి జి. వెంకటేశ్వర్లు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు మస్తాన్ అన్నారు.

వసతులను ఉపయోగించుకోండి

కోడేరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వాలు విద్యార్థులకు కల్పించే వసతులను ఉపయోగించుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంఈవో భాస్కర్‌శర్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోడేరు ఆవరణలో డిజిటల్ టీవీ ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించే పద్ధతిని, ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయికి వచ్చే పిల్లలు బడి మధ్యలో మానేయకుండా ప్రభుత్వం కల్పించిన అవకాశాలను ఉపయోగించాలన్నారు. విద్యార్థుల తల్లి దండ్రులకు చెప్పి ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని రకాల వసతులు నాణ్యమైన చదువు అందిస్తూ పౌష్టికాహార లోపం లేకుండా మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా రాగిజావా, బెల్లము, వారానికి మూడు గుడ్లు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, జడ్పీహెచ్‌ఎస్ కోడేరు ప్రధానోపాధ్యాయులు సుధారాణి ఉన్నారు.

మటన్, చికెన్, చేపల వ్యర్థాల సేకరణకు వేలం పాట

కల్వకుర్తి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : కల్వకుర్తి మునిసిపల్ పరిధిలో మటన్, చికెన్, చేపల వ్యర్థాల సేకరణకు సంబంధించిన వేలం పాట గురువారం నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటలో ఇద్దరు పాల్గొనగా, వారిలో కల్వకుర్తికి చెందిన బలరాముడు 5లక్షల వెయ్యి రూపాయలకు దక్కించుకున్నాడని పేర్కొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరికుమార్



పెద్దకొత్తపల్లిలో మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పిస్తున్న సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరికుమార్

పెద్దకొత్తపల్లి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నాగర్ కర్నూల్ సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన పెద్దకొత్తపల్లిలోని మండల మహిళా సమాఖ్య భవనంలో మహిళా సంఘాల సభ్యులకు శ్రామిక వికాసం కేంద్రం ఆధ్వర్యంలో 'సైబర్ నేరాలు, పిల్లలపై వాటి ప్రభావం' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ విపరీతంగా పెరిగిందని, పిల్లలపై వీటి ప్రభావం ఎక్కువగా ఉందని చెప్పారు. 2019 సంవత్సరం నుంచి పోల్చుకుంటే ప్రస్తుతం క్రైమ్ రేటు 60 శాతానికి పైగా పెరిగిందన్నారు. ప్రతీ ఒక్కరు అప్రమత్తతతో ఉండాలని, కొత్త వ్యక్తులు ఎవరు ఫోన్ చేసినా వారికి వ్యక్తిగత విషయాలు చెప్పరాదని తెలిపారు. అదేవిధంగా పిల్లలకు రాత్రి పూట ఎక్కువ సమయం పెద్ద ఫోన్లు ఇవ్వరాదని సూచించారు. ప్రతీ ఒక్కరు హెల్ప్‌లైన్ 100ను వినియోగించుకోవాలని, అదేవిధంగా ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే గోల్డెన్ అవర్‌లోనే 1930కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రామిక వికాస కేంద్రం డైరెక్టర్ లక్ష్మణ్‌రావు, డీసీపీయూ మల్లేష్, సఖి అడ్మిన్ సునీత, ఏపీఎం అరుణ, సీడబ్ల్యూసీ మెంబరు విష్ణు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుణ, ప్రాజెక్టు కోఆర్డినేటర్ తిరుపాల్ పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి



ఊర్కొండలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న బీజేపీ నాయకుడు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి

ఊర్కొండ, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని బీజేపీ నాయకుడు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీ నిధులతో సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీ నిధులతో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, మాజీ సర్పంచులు మ్యాకల శ్రీనివాసులు, కొమ్ము రాజయ్య, నాయకులు లక్ష్మారెడ్డి, కొమ్ము శ్రీను, సందీప్, లక్ష్మణ్‌గౌడ్, గోపి, బండి మల్లేష్ తదితరులు ఉన్నారు.

పౌల్ట్రీ ఫారాలను తరలించేలా చర్యలు తీసుకోవాలి

- ఎస్ఐకి గుంతకోడూరువాసుల వినతి

తాడూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుంతకోడూరు గ్రామ సమీపంలో పౌల్ట్రీఫారాలు ఉన్నందున అక్కడి నుంచి వెలువడే దుర్వాసనతో తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నామని గుంతకోడూరు గ్రామస్థులు వాపోయారు. పౌల్ట్రీఫారాలను అక్కడి నుంచి తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని గురువారం ఎస్ఐ గురుస్వామికి, ఎంపీడీవో అంజనేయులుకు వినతి పత్రాలు అందజేశారు. నెల రోజులుగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున పౌల్ట్రీ ఫారాల నుంచి వెలువడే దుర్వాసన ఎక్కువైందని తెలిపారు. అధికారులు, పోలీసులు స్పందించి పౌల్ట్రీఫారాలను అక్కడి నుంచి తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల పంచాయతీ కార్యదర్శి ద్వారా నోటీసులు ఇప్పించినప్పటికీ యజమానుల నుంచి ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు.

పూలే, అంబేడ్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఎన్నిక

కోడేరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : మహాత్మజ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ కోసం మండలంలో నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఈ మేరకు కమిటీ అధ్యక్షుడిగా మిద్దె రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎలకంటి శివశంకర్, ఆది బాలకృష్ణ, ఔటా మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఆది సోమనాథ్, సహాయ కార్యదర్శులుగా ఆది శరత్‌బాబు, ఆది రాజు, కోశాధికారిగా యాపచెట్టు లాలు, గౌరవ అధ్యక్షుడిగా లాలయ్య, ఈశ్వర్, పరశురాముడు, సలహదారులుగా అవుట గోవిందు, మహేందర్, కార్యవర్గ సభ్యులుగా విద్య రాజు, వై.రాముడు, మహబూబ్ స్వామిలను ఎన్నుకున్నారు. రామకృష్ణ మాట్లాడుతూ సర్వజనుల ఆధ్వర్యంలో మహనీయుల కార్యక్రమాలను నిర్వహిస్తామని అదే విధంగా పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా అందరిని ఆహ్వానిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

సీనియారిటీ ప్రకారం స్పాట్ విధులు కేటాయించాలి : పీఆర్‌టీయూటీఎస్

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి27 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి వార్షిక పరీక్షల మూల్యాంకనం విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులను సీనియారిటీ ప్రకారం కేటాయించాలని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎస్.సాయిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటికే ఇంటర్, ఎస్ఎస్‌సీ పరీక్షల విధులు నిర్వహించిన ఎస్‌జీటీలను మినహాయించాలన్నారు. ప్రతీసబ్జెక్టు మూల్యాంకనానికి పది శాతం ఉపాధ్యాయులను అదనంగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా పదవీ విరమణకు దగ్గర ఉన్న ఉపాధ్యాయులు, చంటి పిల్లలు ఉన్న ఉపాధ్యాయులకు స్పాట్ విధుల పట్ల మినహాయింపు ఇవ్వాలని కోరారు.

మొక్కలపై నిర్లక్ష్యం వహించొద్దు

చారకొండ, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : నర్సరీల్లోని మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో ఇసాక్ హుసేన్ అన్నారు. గురువారం మండంలలోని జూపల్లిలో నర్సరీని ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో నర్సరీల్లో మొక్కలకు ప్రతీ రోజు రెండు పూటలా నీళ్లు పెట్టి వాటిని సంరక్షించాలని అన్నారు. నర్సరీలో పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని వన సేవకులకు సూచించారు. గ్రామాల్లో ప్రతీ రోజు శానిటేషన్, పారిశుధ్య పనులు, మురుగు కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అన్నారు. జూపల్లి మేకల సంత వేలం పాట వాయిదా వేశామని, త్వరలోనే వేలం పాట తేదీని ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఎంపీవో పాల్గొన్నారు.

పకడ్బందీగా రేషన్ సరఫరా చేయాలి

- తహసీల్దార్ విజయ్‌కుమార్

కోడేరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం పకడ్బందీగా ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా నిర్వహించాలని డీలర్లను తహసీల్దార్ విజయ్‌కుమార్ ఆదేశించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి తహసీల్దార్ కార్యాలయం ఆర్ఐలు సురేం దర్, జములయ్య, రేషన్ డీలర్లు శ్రీనివాసులు, భాస్కర్, శ్రీహరి పాల్గొన్నారు.

సకాలంలో పంపిణీ చేయాలి

తిమ్మాజిపేట, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో రేషన్‌కార్డులు ఉన్న అందరికీ సకాలంలో రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని తహసీల్దార్ రామకృష్ణ సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీపై గురువారం తహసీల్దార్ కార్యాలయంలో రేషన్‌డీలర్లు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి, మండల రెవెన్యూ గిర్దావర్ రవిచందర్, అదనపు గిర్దావర్ హారిక, రేషన్ డీలర్ల సంఘం నాయకులు జుంపాల్ కృష్ణారెడ్డి, రామకృష్ణ, వెంకటస్వామి, సునీత, నరసింహ పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు భూమి పూజ

కోడేరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని జనుంపల్లి గ్రామంలో గురువారం సీసీ రోడ్డుకు ఆ గ్రామ మాజీ సర్పంచు, కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. కాంగ్రెస్ నాయకుడు మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద 8 లక్షలు సీసీ రోడ్లకు మంజూరు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచు ముద్ర గొల్ల శ్రీనివాసులు, రాజు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు కూల్చివేతపై డీపీవోకు ఫిర్యాదు



డీపీవోకు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

పెద్దకొత్తపల్లి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని చిన్నకార్పాములలో ప్రభుత్వం నిర్మించిన డంపింగ్ యార్డును కూల్చివేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు దేశమోని పరశురాముడు కోరారు. గురువారం జిల్లా పంచాయతీ అధికారికి బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై జనవరి 23న పెద్దకొత్తపల్లి ఎంపీడీవోకు గత నెల 17న ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఇంత వరకు అధికారులు స్పందించడం లేదని ఆయన పేర్కొన్నారు. సదరు వ్యక్తులపై పోలీస్ కేసు నమోదు చేస్తూ డంపింగ్ యార్డును పునర్నిర్మించాలని ఆయన జిల్లా అధికారులను కోరారు. సదరు నిందితుల నుంచి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు దేశమోని పరశురాము, మాజీ మండల అధ్యక్షుడు పదిర భీమేష్‌రెడ్డి, నాయకులు తిరుమల్ యాదవ్, బత్తుల ప్రవీణ్ కుమార్ యాదవ్, కోట్ల సుధాకర్, అర్జున్, శివ పాల్గొన్నారు.